


## షహనాజ్ బేగం



ప్రియమైన అక్కకి,

సుధ వ్రాయునది. మేము యిక్కడ క్షేమం. నీవు, బావ క్షేమం అని తలుస్తాను.


నీ మేలు ఈ జన్మలో మరచిపోలేను. నీవానాడు పూనుకోబట్టే నేనీనాడు నా భర్తతో కలిసి సుఖంగా సంసారం చేసుకొంటున్నాను.

లేకపోతే నాజీవితం కుక్కలు చింపిన విస్తరి అయ్యేది. నేనూహించలేక పోతున్నాను.

అక్కా బావ సాక్షాత్తు ఆ శ్రీరామచంద్రుడవంటి వారు. మీది ఆదర్శ దాంపత్యం. మా దాంపత్యం కూడా మీలాంటి ఆదర్శ దాంపత్యం కావాలని కోరుకొంటున్నాను. నేను మా వారు మీకు ఋణపడి వుంటామక్కా.

నేను ఆనాడు నా భర్తతో పోట్లాడి పుట్టింటికి చేరినప్పుడు నాకెన్నో హితబోధలు చేశావు. ఆడదానికి పుట్టిల్లు శాశ్వతం కాదనీ, మంచిఅయినా చెడు అయినా తన భర్తదగ్గరే వుండాలనినచ్చ చెప్పావు. భర్త,పిల్లలులేని ఆడదానిజీవితం మోడైన చెట్టులాటిదని అన్నావు. నాకెంతో ధైర్యాన్ని యిచ్చావు నా భర్త నుంచి విడాకులు పొందాలనుకొన్న నేను హాయిగా నా భర్తతో అన్యోన్యంగా దాంపత్య జీవనము గడుపుతున్నాను. ఇదంతా నీ చలువతోనక్కా. మా వారికి నచ్చచెప్పి నా కాపురం చక్కబెట్టావు. మావారు నన్ను వదలి ఒక్క క్షణం వుండలేక పోతున్నారు. మావారి నుంచి నమస్కారములు అందుకో.

ఇట్లు
నీ చెల్లెలు
సుధ.




ఉత్తరం చదివి పక్కన పడేశాను. చెల్లినుంచి ఉదయం వచ్చిన ఈ ఉత్తరం ఏ పదోసారో చదవటం.

రాత్రి పదిగంటలు దాటాయి.

కానీ శ్రీవారువచ్చే జాడలు కనిపించ లేదు.

సుధ రాసిన మాటలు గుర్తుకు వచ్చాయి.

తనది ఆదర్శ దాంపత్యం అట.

ఆయనగారు సాక్షాత్తు శ్రీరామచంద్రుడట! యింకా నయం.

నా పెదవులపైన విషాదమయిన చిరునవ్వొకటి క్షణమాత్రం వెలిగి మాయమైంది.

బయటచీకటిగాఉంది తనజీవితంలా.

యింతలో బయట స్కూటర్ చప్పుడయింది. వెళ్ళి తలుపుతెరిచాను.

విస్కీ వాసన గుప్పుమంది.

పేకాటలో ఓడిపోయిన తాలుకు కోపంతో రుసరుస లాడుతు వచ్చారు లోపలికి.

"ఏమిటే సౌభాగ్యపు మొహమా! అలా నిలబడ్డావు. లోపలకి తగలడు" అన్నారు. విసురుగా నన్ను నెట్టుతూ,

నీరసంగా లోపలికి నడిచాను

రోజు జరిగే తతంగమేయిది.

ఆఫీసు వదలినతరువాత ఏ క్లబ్బులోనైనా దూరి పేకాట ఆడి, తప్పతాగి, ఏ అపరాత్రికో (ఇల్లు గుర్తుకువస్తే) ఇంటికి చేరేవాడు. పెళ్ళయి ఇన్నాళ్ళు గడిచినా అతని ప్రవర్తనలో ఎలాంటి మార్పు రాలేదు.

అతనిని మార్చాలని శతవిధాల ప్రయత్నించి విఫలమైంది. కాలమే అతనిలో మార్పు తెస్తుందని అనుకొంది.

కథలలో, సినిమాలలో తనభర్తను అదుపులో తెచ్చుకోలేని ఆడది, ఆడది కాలేదనే మాటా విన్నది. కాని తను ఎంతో సమర్థురాలనీ, ఓర్పు సహనం తనకు పెట్టింది పేరనీ ఇతరులు చెప్పగా విన్నది.

ఎన్నో విడిపోయిన జంటలను కలిపి వారి కాపురాలను చక్కదిద్దింది.

కాని తన భర్త దృష్టిలో తను ఓ

## కావలెను

ఈ శిథిల వ్యవస్థను కూల్చి;
సమసమాజ భవంతికి
'ప్లాన్' గీయగల
ఇంజనీర్ కావలెను.
అర్హత : మానవత్వం.

— శివరాం

వేశ్యవ మొహం....ఓ వెర్రిబాగుల్ది.

ఏమీ చెప్పలేక, చెయ్యలేక, వ్యథా భరితమైన హృదయంతో మౌనం వహించాను.

"ఏమిటే ఆలోచిస్తున్నావు? కూడు వడ్డేస్తావా?"

నా చెంప ఛెళ్ళుమంది.

అతని కళ్ళు నిప్పులు కక్కుతున్నాయి.

చెంపను ఓ చేత్తో తడుముకుంటూ అతనికి అన్నీ అమర్చి పెట్టాను.

భోజనం చేస్తున్నంతసేపూ కూరలకు వంకలు పెడ్తూ తనను పుట్టించిన తండ్రి దగ్గరనుంచి తన వంశ పారంపర్యాన్ని తనకు తెలిసిన బూతుమాటలతో ముంచెత్తి భోజనం ముగించి మంచం చేరాడు. పండిళ్ళు సర్దుతున్న నన్ను అతను పిలిచాడు కొద్దిసేపటిపాటు అతని చేతిలో మరబొమ్మనైపోయాను. శారీరక సుఖం అనంతరం అతడు నిద్రలో జారుకున్నాడు.....

ఎందుకో ఆగకుండ కన్నీళ్ళ ధారాపాతంగా కారుతున్నాయి.

కన్నీటితో తలగడంతా తడిసిపోయింది.

ఆలోచనలు పరిపరివిధాల పోయాయి.

దినదిన గండంగా గడిచే యిలాంటి సంసారాన్ని సుధ ఆదర్శ దాంపత్యం అనీ, చండశాసనుడయిన తన భర్తను శ్రీరామచంద్రుడితోనూ పోల్చింది.

సుధా, నాకు నీకు తేడా ఏమిటో తెలుసా? నీవు లోకానికి సంఘానికి చూసి భయపడక నీ భర్త ప్రవర్తన నీకు నచ్చక, అతనితో ఎదురు తిరిగి వ్యవహారం విడాకులదాకా వచ్చినా, ఇంకా నీ కాపురాన్ని చక్కబెట్టుకొన్నావు. యిందులో నేను చేసిన సహాయం ఏమీ లేదు. నా కష్టసుఖాలు ఏనాడూ పెదవి విప్పి ఎవరికీ చెప్పుకోలేదు నా గుండెల్లో పదిలంగా దాచుకొన్నాను. అనుక్షణం లోకానికి, సంఘానికి భయపడే నాలాంటి జీవితాలు ఇలా తెల్లారిపోవలసినదేనమ్మా. అందుకే నీలాంటి నాయకులు కొందరు ఆదర్శదాంపత్యం అంటూ నా దాంపత్యాన్ని అందలం ఎక్కించారు నీకు నాకు తేడా యిదే తెలిసిందా.

ఆడదానికి మగవాడి అండ ఎంతో అవసరం.

ఆ బలహీనతని కనిపెట్టి ఆడుకోవటం మగవాడికి సరదా. భర్తను వదిలేసిన స్త్రీని సంఘం గౌరవించదు. అలాంటి పరిస్థితి ఎందుకు కలిగిందో లోకానికి సంఘానికి అనవసరం. నీలాంటి ధైర్యస్థులు కొందరు అప్పుడప్పుడు పురుషాధిక్యానికి తల ఒగ్గక ఎదురు తిరుగుతారు. కాని నీ తలిదండ్రులు, ఈ సమాజం, నాలాంటి వారు కొందరు కలసి తిరిగి నిన్ను భర్తకు అప్పచెప్పుతారు ఇదీకథ!

ఆ మాటలు పెదవులమీదినుంచి వచ్చినవి కావు. నా అంతరంగంలో నించి వెలువడిన మాటలు. ★